క్లుప్తంగా

సంతలో సౌకర్యాలపై సంతృప్తి



సంతలో సదుపాయాలను పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ మోహన్‌రావు

దత్తిరాజేరు: పెదమానాపురం వారపు సంత పరిసరాలను డీఎల్‌పీఓ మోహన్‌రావు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి శనివారం పరిశీలించారు. సంతలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, పశువులను వాహనాల్లో దించేందుకు,ఎక్కించేందుకు ఏర్పాటు చేసిన ర్యాంపులు, నీటి కుండీలు, పశువుల విశ్రాంతశాలలను పరిశీలించారు. సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం దగ్గరలో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. ఈఓపీఆర్డీ వాణిశ్రీ, పంచాయతీ కార్యదర్శి వాసంతి,సర్పంచ్ గొటివాడ దాసు,సంత యజమానులు రామునాయుడు,తిరుపతినాయుడు,శ్రీను పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గజపతినగరం: గజపతినగరం టౌన్ ఫీడర్ పరిధిలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ఎస్.కృష్ణమూర్తి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా విద్యుత్ పను లు చేపట్టనున్న నేపథ్యంలో గజపతినగరం టౌన్, పురిటిపెంట, ఎం.వెంకటాపురం, ఎం.జి.ఆర్.పురం గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

త్వరితగతిన గృహనిర్మాణాలు పూర్తిచేయాలి



నిర్మాణం పూర్తయిన ఇంటి వద్ద ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ, తదితరులు

వేపాడ: ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి పి.ఎస్.ఎల్.వి.లక్ష్మీనారాయణ లబ్ధిదారులను కోరారు. హౌసింగ్‌డే సందర్భంగా దబ్బిరాజుపేటలో జగనన్న లేఅవుట్‌తో పాటు సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నాయా, బిల్లులు పెండింగ్ ఉన్నా యా అని ఆరా తీశారు. అవసరమైతే ఐకేపీ ద్వారా రుణం తీసుకోవచ్చని సూచించారు. గ్రామంలో మొత్తం 77మందికి గృహాలు మంజూరు కాగా 46 నిర్మాణాలు పూర్తయ్యాయని, ముగ్గురు ఇంకా పనులు ప్రారంభించాల్సి ఉందని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నా యని హౌసింగ్ ఏఈ అప్పలనాయుడు తెలిపా రు. సర్పంచ్ దండుపాటి ముత్యాలమ్మ, గ్రామపెద్దలు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

బిందు సేద్యం లాభదాయకం



డ్రిప్ యూనిట్‌ను పరిశీలిస్తున్న పీడీ లక్ష్మీనారాయణ


శృంగవరపుకోట: బిందు, తుంపర సేద్యం విధానాలు రైతులకు ఎంతో లాభదాయకమని, తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగుచేసుకోవచ్చని ఏపీ ఎంఐపీ పీడీ లక్ష్మీనారాయణ చెప్పారు. కాపుసోంపురం గ్రామంలో రైతు మళ్ల రామకృష్ణ రాయితీపై ఏర్పాటు చేసిన బిందు సేద్యం(డ్రిప్ ఇరిగేషన్) పరికరాలను శనివారం ఆయన పరిశీలించారు. వీఏలు జె.సుమ,ఎంఐ ఇంజినీర్ శ్రీనివాసరావు, ఏఓ మూర్తి, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



శృంగవరపుకోట: ఆర్టీసీ కాంప్లెక్స్‌లో మాక్ డ్రిల్ చేస్తున్న ఫైర్ సిబ్బంది

గజపతినగరం/ కొత్తవలస/ శృంగవరపుకోట : అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక సిబ్బంది శనివారం ప్ర యోగాత్మకంగా అవగాహన కల్పించారు. గజపతినగరం ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వేస్టేషన్, కొత్తవలస పి. ఎం.ఎల్. కాంప్లెక్స్, ఎస్.కోట ఆర్టీసీ కాంప్లెక్స్‌లో అగ్నిమాపకశాఖ అధికారులు ఎం.ఎస్.వి.రవిప్రసాద్, అశోక్‌కుమార్, షేక్ మదీనా ఆధ్వర్యంలో సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించారు. అగ్నిప్రమాద సమయంలో మంటలు ఎలా అదుపు చేయాలి, ప్రమాదంలో చిక్కుకున్న వారిని ఎలా కాపాడాలి తదితర అంశాలను ప్రయోగాత్మకంగా వివరించారు.



గజపతినగరం: రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారులు

విభిన్న ప్రతిభావంతులకు అండగా ప్రభుత్వం

- ఉపకరణాల ఎంపిక శిబిరాన్ని ప్రారంభించిన జెడ్పీ చైర్మన్, ఎంపీ
- శిబిరాలను సద్వినియోగించుకోవాలి : కలెక్టర్ నాగలక్ష్మి



శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎంపీ చంద్రశేఖర్

చీపురుపల్లి: విభిన్న ప్రతిభావంతులను ఆదుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని, అన్ని విధాలా వారికి అండగా నిలుస్తోందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. విభిన్న ప్రతిభావంతులు, వయోజనుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గరివిడిలోని శ్రీరామ్ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన చీపురుపల్లి నియోజకవర్గస్థాయి విభిన్న ప్రతిభావంతుల ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని వారు ప్రారంభించారు. విభిన్న ప్రతిభావంతులతో మాట్లాడి వారి సమస్యలు, వారికి ఏ ఉపకరణాలు అవసరమో తెలుసుకున్నారు. ఉపకరణాలకు ఎంపికైన వారి వివరాలతో ప్రత్యేక జాబితా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన ఉపకరణాలు పంపిణీ చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలిమ్-కో అనే సంస్థ ద్వారా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయించినట్టు చెప్పారు. ఎంపికైన వారికి, వారి అవసరాన్ని ఆధారంగా మూడు చక్రాల సైకిళ్లు వీల్ చైర్లు, చంక కర్రలు, కృత్రిమ కాళ్లు, కాలీఫర్స్, రోలేటర్స్, వినికిడి మిషన్లు, వాకింగ్ స్టిక్స్, బ్యాటరీ ఆపరేటెడ్ మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ చేస్తారని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పేదలకు మేలు జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా విభిన్న ప్రతిభావంతులకు రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో ఉపకరణాలు పంపిణీ చేస్తున్నారని, అందులో విజయనగరం జిల్లా ఉండడం అదృష్టంగా భావించాలన్నారు. జిల్లాలో దాదాపు రూ.4 కోట్ల విలువైన ఉపకరణాల పంపిణీకి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రభుత్వం వికలాంగుల పునరావసం, సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తోందన్నారు.



విభిన్న ప్రతిభావంతులను పరిశీలిస్తున్న జెడ్పీ చైర్మన్, ఎంపీ, కలెక్టర్



దివ్యాంగుడితో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఉపకరణాల పంపిణీ కోసం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న శిబిరాలను విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సూచించారు. ఈ శిబిరాలను విభిన్న ప్రతిభావంతులు అరుదైన అవకాశంగా భావించాలని అన్నారు. జెడ్పీ సీఈఓ డాక్టర్ ఎం.అశోక్‌కుమార్, డిప్యూటీ సీఈఓ కె.రాజ్‌కుమార్, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడీ జగదీష్, ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, గరివిడి జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, చీపురుపల్లి సర్పంచ్ మంగళగిరి సుధారాణి, వైఎస్సార్ సిపి నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మీసాల విశ్వేశ్వరరావు, పొన్నాడ కుమార్, పతివాడ రాజారావు, ఎంపీడీఓలు కె.రామకృష్ణరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాల ప్రారంభం



కొత్తవలస: పాదచారులకు మజ్జిగ అందిస్తున్న సీఐ బాలసూర్యారావు

కొత్తవలస: స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కొత్తవలస సీఐ ఎస్.బాలసూర్యారావు శనివారం ప్రారంభించారు. పాదచారులు, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నాయని, ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐ బొడ్డు దేవి, ఏఎస్ఐ రాజులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆశయ ఆధ్వర్యంలో..

చీపురుపల్లి: పట్టణంలోని జి.వి.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల బస్ షెల్టర్ వద్ద ఆశయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవి పూర్తయ్యేంత వరకు ఈ చలివేంద్రం కొనసాగుతుందని, తొలిరోజు మజ్జిగ పంపిణీ చేశామని ఆ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ తెలిపారు.

ఉపకరణాల ఎంపిక గుర్తింపు శిబిరం రేపు

బొండపల్లి: నియోజకవర్గ కేంద్రం గజపతినగరంలో ఈనెల 17న విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాలు అందించేందుకు ఎంపిక శిబిరం నిర్వహించనున్నట్టు ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గస్థాయిలో నిర్వహించే ఈ శిబిరానికి అన్ని గ్రామాల్లోని విభిన్న ప్రతిభావంతులు హాజరు కావాలని కోరారు. శిబిరంలో వైద్య సిబ్బంది పరీక్షలు చేసి, అవసరమైన పరికరా లు ఉచితంగా పంపిణీ చేసేందుకు ఎంపిక చేస్తారని, ఈ అవకాశాన్ని విభిన్న ప్రతిభావంతులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సంక్షిప్తంగా...

దేవుపల్లిలో భూరీసర్వే

బొండపల్లి: మండలంలోని దేవుపల్లి గ్రామంలో సమగ్ర భూసర్వేను జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు వందేళ్ల క్రితం సమగ్ర భూసర్వే జరిగిందని, ఇన్నాళ్లకు సీఎం జగన్ రీసర్వే చేయిస్తున్నారని, రైతులు సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు. సర్వేయర్ శివకుమార్, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఇట్లా తిరుపతిరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

18న విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

గజపతినగరం: స్థానిక విద్యుత్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ కార్యాలయంవద్ద ఈనెల 18వ తేదీన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించనున్నట్లు ఆ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ పి.నాగేశ్వరరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు సీజీఆర్ఎఫ్ చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణ, కమిటీ సభ్యుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గజపతినగరం సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యలపై వినతులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, హెచ్చుతగ్గులు, బిల్లుల సమస్యలు, కొత్త సర్వీసుల మంజూరులో జాప్యం,బిల్లుల్లో పేరు మార్పిడి, సరఫరా పునరుద్ధరణలో ఇబ్బందులు,నియంత్రిక మార్పిడి తదితర సమస్యలను లిఖిత పూర్వకంగా తెలియ జేయవచ్చని తెలిపారు.

గురుకుల పాఠశాల సందర్శన

వేపాడ: స్థానిక ఏపీ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా గురుకుల పాఠశాల సమన్వయ కర్త బి.చంద్రావతి శనివారం సందర్శించారు. విద్యార్థినులకు అందించే రాగి జావ రుచిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థినుల విద్యాసామర్థ్యాన్ని పరీక్షించారు. అనంతరం విద్యార్థినులతో సమావేశమయ్యారు. వసతిగృహంలో సదుపాయాలు, సమస్యలపై ఆరా తీశారు. పలుఆరోగ్య జాగ్రత్తలు సూచించారు. ఆమె వెంట ప్రిన్సిపాల్ ఉషారాణి ఉన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

మెరకముడిదాం: మండలంలోని భీమవరం ఆరిగెడ్డ చెరువు, రాచగుమడాం ధర్మకోనేరులో చేపడుతున్న ఉపాధి పనులను ఉపాధి హామీ పథకం ఏపీఓ ఎస్.పెదఅప్పలనాయుడు శనివారం పరిశీలించారు. వేతనదారులతో ఆయన మాట్లాడుతూ ఉపాధి సిబ్బంది ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేస్తే ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట వేతనం రూ. 272 అందుతుందని చెప్పారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

ఖరీఫ్ ప్రణాళికలు సిద్ధం చేయండి

బొండపల్లి: ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీపీ చల్లా చలం నాయుడు అధికారులకు సూచించారు. మండలంలోని గ్రహపతి అగ్రహారం గ్రామంలో మండల వ్యవసాయ సలహా మండలి సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు అవసరం అయిన విత్తనాలతో పాటు ,ఎరువులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుగా ప్రణాళికలు సిద్ధంచేయాలని చెప్పారు. మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ తాళ్లపూడి కృష్ణ, డీటీ ఆర్.శంకరరావు, ఎంపీడీఓ వేదవతి, ఏఓ పి.వి.మల్లికార్జునరావు, సర్పంచ్ సిరిపురం పూర్ణిమ, వ్యవసాయ సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతో మెలగాలి

కొత్తవలస: ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తన కలిగి ఉండాలని సీఐ ఎస్.బాలసూర్యారావు అన్నారు. వివిధ కేసుల్లో అనుమానుతులుగా ధున్నవారు, రౌడీషీట్ ఉన్నవారికి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఆయన అవగాహన కల్పించారు. నేరారోపణలు ఎదుర్కొంటున్న వారితో పాటు నేరాలు రుజువైన వారు ఇప్పటికైనా మంచి బుద్ధితో మెలగాలన్నారు. అప్పడే సమాజంలో గౌరవం లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలకు లోబడి మెలగాలని,నేరాలకు పాల్పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ఎస్ఐ బొడ్డు దేవి పాల్గొన్నారు.

నవధాన్యాలు సాగు చేయాలి

గజపతినగరం: ప్రధాన పంట వేసే ముందు ప్రతీ రైతు తమ పొలాల్లో నవధాన్యాలు సాగు చేయాలని వ్యవసాయ శాఖ ఏడీఏ భారతి సూచించారు. దత్తిరాజే రు ఆర్బీకేలో భూసార పరీక్ష వారోత్సవాలను వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ధన్నాన త్రినాథ్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఏఓ అనురాధ మాట్లాడుతూ రైతులు దూరప్రాంతాలకు వెళ్లాల్సిన పని లేకుండా ఆర్బీకేల ద్వారా ప్రతీరైతు భూసార పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

విత్తనాలను సిద్ధం చేయండి

గంట్యాడ: రానున్న ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు రాయితీపై విత్తనాలు పంపిణీ చేసేందుకు రైతు భరోసా కేంద్రాల వారీగా ప్రణాళికలు తయారు చేసి ముందుగా నిల్వ చేసుకోవాలని ఎంపీపీ పీరుబండి హైమావతి సూచించారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయించి రైతులకు సకాలంలో వాటి ఫలితాలను అందించాలని, ఎరువుల వాడకంపై అవగాహన కల్పించాలని చెప్పారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని చెప్పారు. అనంతరం భూసార పరీక్షలపై వ్యవసాయ సిబ్బందికి ఏడీఏ నాగభూషణం, ఏఓ శ్యామ్ సుందర్ శిక్షణ ఇచ్చారు. జెడ్పీటీసీ వర్రి నరసింహామూర్తి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రంధిరాము పాల్గొన్నారు.

ఎవరు మంచి చేశారో బేరీజు వేసుకోండి



కొత్తవలస: కొత్తవలసలో ఇంటికి ' మా నమ్మకం నువ్వే జగన్' స్టికర్‌ను అతికిస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

గత టీడీపీ ప్రభుత్వం, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలనలో ఎవరు తమకు మంచి చేశారన్నది ప్రజలే బేరీజు వేసుకోవాలని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజలకు సూచించారు. చీపురుపల్లి, శృంగవరపుకోట, గజపతినగరం నియోజకవర్గాల్లో ' జగనన్నే మాభవిష్యత్– మా నమ్మకం నువ్వేజగన్' కార్యక్రమం తొమ్మిదో రోజు శనివా రం కొనసాగింది. నాయకులు, గృహసారథులు, ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి పథకాలపై సర్వే చేశారు. గత టీడీపీ పాలనకు, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనకు తేడాలను ప్రజలకు వివరించారు. టీడీపీ పాలనలో చంద్రబాబు చేసిన మోసాలను గుర్తు చేశారు. సీఎం జగన్ పార్టీలకు అతీతంగా ఇంటింటికీ పథకాలు అందిస్తున్నారని, సంక్షేమానికి, అభివృద్ధికి సమప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. చీపురుపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, కొత్తవలసలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే శ్రీనివాసరావు, , రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలినాయుడుబాబు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



చీపురుపల్లి: చీపురుపల్లి గవిడి వీధిలో పథకాలను వివరిస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్



గుర్ల: వల్లాపురంలో పథకాలను వివరిస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణరాజు



చీపురుపల్లి: చీపురుపల్లి దేవాంగులవీధిలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసనాయుడు



మెరకముడిదాం: మెరకముడిదాంలో పథకాలను వివరిస్తున్న మండల జేసీఎస్ ఇన్‌చార్జి ప్రసాద్, తదితరులు



జామి: లొట్లపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, గృహసారథులు



వేపాడ: చామాలాపల్లిలో పథకాలను వివరిస్తున్న సర్పంచ్ సతీష్, తదితరులు



దత్తిరాజేరు: టి భూర్జవలసలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న సర్పంచ్ క్రాంతికుమార్



గజపతినగరం : గజపతినగరంలో పథకాలపై సర్వే చేస్తున్న ప్రజాప్రతినిధులు, గృహసారథులు

పారదర్శకంగా గడప గడపకూ సంక్షేమం



మహిళలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

- ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

బొండపల్లి: పార్టీలతో సంబంధం లేకుండా గడప గడపకూ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని జి.పి.అగ్రహారం గ్రామంలో శనివారం ఉదయం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సమప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. కొన్ని మీడియా చానెళ్లతో పాటు పచ్చ పత్రికలు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని, వారి మాయమాటలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. గజపతినగరంలోని 30 పడకల ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసి,అవసరమైన భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో నాడు–నేడు పథకంలో భాగంగా తొలివిడతలోనే 50 శాతం పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. గజపతినగరం మండలం పత్రువాడ గ్రామం వద్ద చంపావతి నదిపై వంతెన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని చెప్పారు. త్వరలోనే సాలూరు నియోజకవర్గంలోని కొంత ప్రాంతంతో పాటు నియోజకవర్గంలోని దత్తిరాజేరు మండలంలోని కొంత ప్రాంతంలో గిరిజన యూనివర్సిటీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలు నాయుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.వి.ప్రభూజీ, ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, ఎంపీడీఓ ఎ.వేదవతి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఈదుబిల్లి కృష్ణ, డీటీ ఆర్.శంకరరావు, సర్పంచ్ సిరిపురం పూర్ణిమ, నాయకులు సిరిపురం నాయుడు బాబు,సిరిపురం తిరుపతి పాల్గొన్నారు.

కలిసికట్టుగా బాల్యవివాహాలను కట్టడి చేద్దాం



మాట్లాడుతున్న కేసలి అప్పారావు

చీపురుపల్లి: అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పూర్తిస్థాయిలో బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ కేసలి అప్పారావు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ,అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడంపై అన్నిశాఖలూ దృష్టిసారించా లని అన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ మహిళా పోలీసులు సంయుక్తంగా ఆలోచన చేస్తే బాల్య వివాహాల ని ర్మూలన సాధ్యమేనని అన్నారు. బాల్య వివాహాలతో జరిగే నష్టాలను తల్లిదండ్రులకు వివరించాని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ ద్వారా దేశంలో ఎక్కడా లేనివిధంగా అతిపెద్ద అధికార యంత్రాంగం మన వద్ద ఉందని, వీరి ద్వారా గ్రామాల్లో బాల్య వివాహాలతో పాటు అసాంఘిక కార్యక్రమాలను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు అవకాశం ఉందన్నారు. బాల్య వివాహాలు జరిపించే వారితో పాటు అలాంటి పెళ్లి భోజనాలకు వెళ్లిన వారు, పురోహితులు అందరిపైనా కేసులు నమోదు చేస్తారని చెప్పారు.ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, జెడ్పీ టీసీ వలిరెడ్డి శిరీష, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, ఐసీడీఎస్ పీడీ శాంతకుమారి, మండల ప్రత్యేక అధికారి కె.రాజ్ కు మా ర్, ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు, ఐసీడీఎస్ పీఓ కె.వి.ఎస్.రాజ్యలక్ష్మి,వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు తప్పనిసరి



గుర్ల: మాట్లాడుతున్న జేడీ రామారావు



జామి: భూసార పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న ఏఓ కిరణ్‌కుమార్

గుర్ల: రైతులు అంతా తప్పనిసరిగా తమ పొలాల్లో భూసార పరీక్షలు చేయించాలని జేడీ వి.టి.రామారావు సూచించారు. మట్టినమూనా సేకరణ, భూసారపరీక్షలపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రైతులు, సచివాలయ విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్లు(వీఏఏలు)కు శనివారం అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో సుమారు 150 ఎకరాల్లో మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు చేయాలని వ్యవసాయ అధికారులకు ఆదేశించారు. జిల్లా అగ్రికల్చరల్ అడ్వయిజరీ బోర్డు సభ్యుడు మధుసూదనరావు, ఏఓ తిరుపతిరావు పాల్గొన్నారు.

మట్టినమూనాల సేకరణ

మెరకముడిదాం: చినబంటుపల్లి గ్రామంలో ఏఓ శ్రావణితేజ ఆధ్వర్యంలో భూసార పరీక్షల నిమిత్తం మట్టి నమూనాల సేకరణపై వీఏఏలకు శనివారం అవగాహన కల్పించారు. పలువురు రైతుల పొలాల నుంచి వీఏఏలు మట్టినమూనాలు సేకరించారు. ఏఓ మాట్లాడుతూ భూసార పరీక్షలవల్ల సంబంధిత భూమిలో ఏ పంటలు సాగుచేస్తే మంచి దిగుబడులు వస్తాయో అంచనావేయవచ్చని చెప్పారు.

వేపాడ/ జామి: మట్టినమూనా సేకరణ, భూసార పరీక్షలపై వీఏఏలు, వీహెచ్ఏలకు వేపాడ, జామి మండల కేంద్రాల్లోని పలువురి రైతుల పొలాల్లో ఏఓలు సి.బి.యశ్వంతరావు, కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కల్పించారు.

గజపతినగరంలో..

గజపతినగరం: భూసార పరీక్ష వారోత్సవాలను వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సామంతుల పైడిరాజు అధ్యక్షతన స్థానిక వ్యవసాయ సబ్ డివిజన్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఏడీఏ మహరాజన్ మాట్లాడుతూ ప్రతీ రైతు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని అన్నారు. అనంతరం వ్యవసాయ సిబ్బందికి భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారులు ధనలక్ష్మి, గోవిందమ్మ,ఎంపీడీఓ సుదర్శనం. తహసీల్దార్ అరుణకుమారి, నాయకులు బెల్లాన త్రినాథ పాల్గొన్నారు.

పాలిసెట్‌కు ఉచిత కోచింగ్

చీపురుపల్లి: పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో పాలిసెట్‌కు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.విజయలక్ష్మి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 17 నుంచి కళాశాల ఆవరణలో శిక్షణ శిబిరం ప్రారంభమవుతుందని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కళాశాల అధ్యాపకులే శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు తమ వివరాలను 89196 20773, 98661 17234 నంబర్లకు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని సూచించారు.

ఆలయానికి వెండి ఆభరణాల బహూకరణ



ఆభరణాలు అందజేస్తున్న దాతలు, స్థానిక నాయకులు

వేపాడ: కృష్ణారాయుడుపేట గ్రామంలోని కృష్ణాలయానికి విశాఖపట్నం జిల్లాలోని సుజాతనగర్‌కు చెందిన దాతలు స్వర్ణపూడి మురళీకృష్ణ, అలేఖ్య దంపతులు కిలో వెండి ఆభరణాలు బహూకరించారు. రూ.70 వేలతో కృష్ణుడి విగ్రహానికి వెండి తొడుగులు, కిరీటం చేయించారు. వీటిని సర్పంచ్ బాలబాబు దంపతులు, మాజీ సర్పంచ్ పైడిబాబు సమక్షంలో ఆలయ అర్చకులకు శనివారం అందజేశారు.